జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి    బుధవారం 5 ఆగస్టు 2026    సంపుటి : 17    సంచిక :16    పేజీలు : 8  వెల : 1/-    RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

# కృష్ణమ్మ.. కరువు తీరా కదులుతోంది

**ఆల్మట్టి నుంచి శ్రీశైలం వరకు పోటెత్తుతున్న వరద**

**జూరాలకు 2.41 లక్షల క్యూసెక్కుల ప్రవాహం**

**మరో ఐదారు రోజుల్లో నిండనున్న శ్రీశైలం ప్రాజెక్టు**



హైదరాబాద్/గద్వాల/అచ్చంపేట: కృష్ణమ్మ..కరువు తీరా కదులుతోంది. ఆల్మట్టి నుంచి శ్రీశైలం జలాశయం వరకు ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం జలాశయంలో మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 1,91,076 క్యూసెక్కుల వరద చేరుతుండడంతో జలాశయ గరిష్ట నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలకుగాను 106.41 టీఎంసీలకు నిల్వలు చేరాయి. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టుకు 2.41 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 30 గేట్లు ఎత్తి 2.53 లక్షల క్యూసెక్కుల నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 20 టీఎంసీల నీళ్లు రావడంతో మరో ఐదారు రోజుల్లో జలాశయం నిండనుందని అంచనా వేస్తున్నారు. దీంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసే అవకాశముంది. శ్రీశైలం జలాశయ గరిష్ట నిల్వమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 860 అడుగులకు నీటినిల్వలు చేరాయి. కృష్ణా ప్రధాన పాయపై కర్ణాటకలో ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలకు వరద ఉధృతి కొనసాగుతోంది. ఆల్మట్టి జలాశయానికి 1.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తగా, వచ్చిన వరదను వచ్చినట్టు కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో నారాయణపూర్ జలాశయానికి 1.5 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో 1.45 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మహారాష్ట్రలో ఉపనది భీమాపై ఉన్న ఉజ్జయినీ జలాశయానికి 68,897 క్యూసెక్కుల వరద వస్తుండగా, 75,626 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ఇక ఉపనది తుంగభద్రపై కర్ణాటకలో ఉన్న తుంగభద్ర జలాశయానికి సైతం వరద ఉధృతి పెరుగుతోంది. జలాశయానికి 82,087 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 105.79 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గానూ 51.15 టీఎంసీలకు నిల్వలు చేరాయి. వరద ఇలానే కొనసాగితే మరో వారం రోజుల్లో తుంగభద్ర జలాశయం సైతం నిండి శ్రీశైలం వైపు తుంగభద్ర జలాలు పరుగులు తీయనున్నాయి. సాధారణంగా ఆగస్టులోనే కృష్ణానదికి అధిక వరద వస్తుందని నీటిపారుదల శాఖ అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరువు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కృష్ణమ్మ ఆశలు రేకెత్తిస్తోంది.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ



**సొంత ఖర్చులతో ఐదో వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు**

**సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్**

**20 ఏళ్ల నుంచి తీరని విద్యుత్ సమస్య నేటితో పరిష్కారం**

**సర్పంచ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్,తాండ వాసులు**

# సిద్దాపూర్ ఎకో పార్క్ జీవో 641 చేయాలి



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన 641 జీవో నేపథ్యంలో కొనసాగుతున్న ఉద్యమాలపై దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న క్లైమేట్ ఫ్రంట్ తెలంగాణ స్టీరింగ్ కమిటీ దృష్టి సారించింది. ఈ క్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు రుచిత్ ఆశా కమల్, అన్సారి, అరుణ్య జ్యోతి తదితరులు ఎనిమిది మంది సభ్యులతో కూడిన బృందంగా సిద్ధాపూర్ గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలోకి వెళ్లేందుకు స్థానిక పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారని క్లైమేట్ ఫ్రంట్ సభ్యులు ఆరోపించారు. అనంతరం సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడవత్ రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో బృందం గ్రామస్తులను మరియు కుల్చర్లకుంట తండాను ఇంకో పార్కు స్థలాన్ని సందర్శించి తండావాసులతో కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది.

# బీఆర్ఎస్ హయాంలో అక్రమ కేసులు..

**నేడు విచారణకు హాజరైన శివసేనా రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి**

**నాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేంద్రం అక్రమ ఈడీ కేసులు**

**నిరసిస్తూ బషీర్ బాగ్ ఈడీ ఆఫీసు ఎదుట ధర్నా .. యూత్ కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు**

**ఇవాళ కేసు విచారణకు హాజరైన శివసేనా రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నేతలు**



# ఆగస్టు 6 'ఛలో హైదరాబాద్' మహా ధర్నాను విజయవంతం చేయాలి

## విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్య పరిరక్షణే లక్ష్యం: ఎస్ఎఫ్ఐ



షాద్‌నగర్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి ): విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' విద్యార్థుల మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వద్ద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించడం, విద్యార్థుల హక్కులను కాపాడడం కోసం ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ ఉద్యమంలో ప్రతి విద్యార్థి బాధ్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు పరిసర ప్రాంతాల కళాశాలల విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో హాజరై మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అదిల్, నాయకులు చరణ్, శివ, రాంచరణ్, తరుణ్, రాజేష్, శ్రీనేత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన

మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి



కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి కలిసి బహుమతి అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..గ్రామ ములో అందరు కలిసిమెలిసి ఉండాలని,శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు,ఆన్‌లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమానస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని సీఐ నాగార్జున రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్,రవీందర్ రెడ్డి,పాపి రెడ్డి,దామోదర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో మిషెలిన్ ప్రైమసీ 5 ఆవిష్కరణ



హైదరాబాద్, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) : ప్రపంచ ప్రముఖ టైర్ తయారీ సంస్థ మిషెలిన్ భారత్‌లో తయారైన తొలి ప్యాసింజర్ కార్ టైర్ మిషెలిన్ ప్రైమసీ 5ను విడుదల చేసినట్లు మిషెలిన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శాంతను దేశ్‌పాండే మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా దేశంలోనే తయారు చేసిన ఈ టైర్ భద్రత, సౌకర్యం, మన్నిక, శక్తి సామర్థ్యంలో మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు. టైర్ టెక్నాలజీ ఇంటర్నేషనల్ అవార్డ్స్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎక్సలెన్స్ లో 'టైర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డు గెలుచుకున్న ఈ టైర్ ఈ నెల నుంచి దేశ వ్యాప్తంగా మిషెలిన్ స్టోర్లు, సుమారు 800 అధీకృత డీలర్ల వద్ద అందుబాటులోకి ఉంటుందని పేర్కొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ

## సొంత ఖర్చులతో ఐదో వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు
## సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
## 20 ఏళ్ల నుంచి తీరని విద్యుత్ సమస్య నేటితో పరిష్కారం
## సర్పంచ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్,తాండ వాసులు





కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) అభివృద్ధి అంటే సిడి తాండ.. సిడి తాండ అంటే అభివృద్ధి అని తండావాసులు అంటున్నారు..నందిగామ మండలంలోని సిడి తాండ లో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో ఐదో వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తాండలో విద్యుత్ సమస్య వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా వెంటనే సర్పంచ్ స్పందించి 20 ఏళ్ల నాటి విద్యుత్ సమస్యను నేటితో పరిష్కరించారు.తాండ ఎలాంటి సమస్య ఉన్న సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని ఆయన వివరించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్ మాట్లాడుతూ.. సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన అన్నారు.సమస్యల పరిష్కారంలో ముందుంటున్న సర్పంచ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,నాగేష్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,తాండ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# 1.426 కేజీల గంజాయి పట్టివేత

ఎన్ ఫోర్స్ మెంట్ టీం సిఐ చంద్రశేఖర్



శేరిలింగంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ పరిధిలోని శేరిలింగంపల్లి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు తనిఖీ చేయగా రాజవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి వద్ద ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ సీఐ చంద్రశేఖర్ సిబ్బంది కలిసి 1.426 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితుడినితోపాటు ఈ కేసులో రేవంత్,సాయి అనే ఇద్దరు వ్యక్తులపై కూడ కేసు నమోదు చేసినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.వీరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని,గంజాయిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం

## జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్





శేరిలింగంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్,ఐఏఎస్ అధ్యక్షతన మంగళవారం జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.సమావేశానికి హాజరైన అధికారులు:ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు (డిసి), సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ సి),సిటీ ప్లానర్ (సిపి),అర్బన్ బయోడైవర్సిటీ (యు బి డి) అధికారులు, ఫైనాన్స్ అడ్వైజర్ (ఎఫ్ ఏ), ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ (ఇ ఓ ఏ),ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఈఈ),డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఒ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి),అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (ఎ ఎం ఒ హెచ్) తదితరులు పాల్గొన్నారు. చర్చించిన ముఖ్యమైన అంశాలు సర్కిల్ స్థాయి సమస్యలు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.పెండింగ్ ఫైళ్లు.. విభాగాలలో నిలిచిపోయిన పెండింగ్ ఫైళ్లను త్వరగా క్లియర్ చేసి,సర్క్యులేట్ చేయాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులు: జోన్ పరిధిలోని అభివృద్ధి పనులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష జరిపారు. వేతనాల చెల్లింపు...సిబ్బంది జీతాల క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్బన్ బయోడైవర్సిటీ (యుబిడి) పనులు... జోన్ పరిధిలో హరితహారం,పార్కుల నిర్వహణ, మొక్కల పెంపకం పనుల పురోగతిని పరిశీలించారు.ఇంజనీరింగ్ విభాగం: రోడ్లు, డ్రైనేజీలు,ఇతర మౌలిక వసతుల ఇంజనీరింగ్ పనుల స్థితిగతులపై చర్చించారు. భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన 'బిల్డ్ నౌ' పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫాగింగ్ రక్షణ చర్యలు.. దోమల నివారణ, సీజనల్ వ్యాధుల అదుపు కోసం జోన్ పరిధిలో ఫాగింగ్ యాక్టివిటీస్‌ను మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి,నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి,ఆగస్టు 04 (ప్రజాజ్యోతి): తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ మధురానగర్ కాలనీ లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసి,ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దగోని రమేష్ గౌడ్,రావులకోల గోవింద్,వెంకటేష్ ,జగదీష్,సంగమేష్,నర్సింహా గౌడ్,దార్గుపల్లి నరేష్,స్థానిక నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ కురుమల హక్కు..

కురుమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కురుమ.
కురుమ జాతికి అన్యాయం జరిగితే సహించేది లేదు ..
షేపార్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మె సత్యనారాయణ
ఫరూక్నగర్ బీరప్ప ఆలయ సందర్శన.



కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి ) బీరప్ప గడ్డ కురుమల హక్కు అని కురుమ జాతికి అన్యాయం జరిగితే సహించేది లేదని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేష్, షేపార్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఫరూక్నగర్ మండల పరిధిలోని బీరప్ప గడ్డ ఆలయాలను కబ్జా చేసి ధ్వంసం చేసే ప్రయత్నం చేయడంతో మంగళవారం కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీరప్ప ఆలయాన్ని కబ్జా చేసి దొంగ చాటుగా రిజిస్ట్రేషన్ చేసిన సీఎస్సై యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎస్సై మొండి వైఖరి వీడకపోతే వారి ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. 100 సంవత్సరాల చరిత్ర గల పురాతన ఆలయంగా బీరప్ప దేవాలయం పేరుగాంచిందని చెప్పారు. బీరప్ప ఆలయ జోలికి వస్తే ఎంతటి వారైనా విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు బండారు నారాయణ, షేపార్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షులు నాగేష్ అరుణ్, రాష్ట్ర యువత అధ్యక్షులు అరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్, రాజ్ కుమార్, రఘు, బండోని గూడా సర్పంచ్ జట్ట కుమార్, మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, కదల శ్రీశైలం, గోవిందు శేఖర్, కుర్మ సంఘ నందిగామ మండల అధ్యక్షులు జంగిలి కుమార్, సీమల రమేష్, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె అజయ్, జిల్ల శంకరయ్య, ఫరూక్నగర్ కురుమ సంఘ అధ్యక్షులు బిక్షపతి, బీరయ్య, సరికొండ మల్లేష్, సరికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డిని కలిసిన సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్



కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య, కొమరబండ మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ ఎకో పార్క జీవో 641 చేయాలి

డంపింగ్ యార్డ్ వివాదంపై జాతీయ స్థాయిలో దృష్టి
క్లైమేట్ ఫ్రంట్ తెలంగాణ స్టీరింగ్ కమిటీ క్షేత్రస్థాయి పర్యటన
గ్రామస్తుల సమస్యలపై అధ్యయనం





**కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన 641 జీవో నేపథ్యంలో కొనసాగుతున్న ఉద్యమాలపై దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న క్లైమేట్ ఫ్రంట్ తెలంగాణ స్టీరింగ్ కమిటీ దృష్టి సారించింది. ఈ క్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు రుచిత్ ఆశా కమల్, అన్సారి, అరుణ్య జ్యోతి తదితరులు ఎనిమిది మంది సభ్యులతో కూడిన బృందంగా సిద్ధాపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోకి వెళ్లేందుకు స్థానిక పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారని క్లైమేట్ ఫ్రంట్ సభ్యులు ఆరోపించారు. అనంతరం సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడవత్ రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో బృందం గ్రామస్తులను మరియు కుల్చర్లకుంట తండాను ఇంకో పార్కు స్థలాన్ని సందర్శించి తండావాసులతో కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. ఈ సందర్భంగా క్లైమేట్ ఫ్రంట్ తెలంగాణ స్టీరింగ్ కమిటీ సభ్యుడు రుచిత్ ఆశా కమల్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ పనిచేస్తోందని తెలిపారు. ప్రజలకు, పర్యావరణానికి ఎక్కడైనా ముప్పు ఏర్పడితే క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం నిర్వహించి, వాస్తవాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక రూపంలో అందజేస్తామని చెప్పారు. అవసరమైతే ప్రజలకు న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూడవత్ రాంబల్ నాయక్ మాట్లాడుతూ.. సిద్ధాపూర్ సమస్యను గుర్తించి క్లైమేట్ ఫ్రంట్ బృందం గ్రామానికి రావడం ఉద్యమానికి బలాన్ని చేకూరుస్తుందని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే సంస్థలు, ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా ఉద్యమానికి మద్దతు తెలపడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు వస్తేనే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాంబల్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో 641 రద్దు అయ్యే వరకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఈ జీవన వ్యతిరేకిస్తూ పెద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జయంతి ఆక్షన్ కమిటీ కరపత్రాలను ప్రతి డోర్ టు డోర్ ఇచ్చి ప్రజలను చైతన్యం చేస్తూ పుచ్చర్లకుంట తండాలో అక్కడ లంబాడి మహిళలతో మాట్లాడడం జరిగింది ప్రతి ఒక్కరి సమస్యను సమస్యగా భావించి ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని చెత్త కుప్పం రాకుండా చూడడం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగాలని అందుకే ఈరోజు ఈ గ్రామాన్ని సందర్శించి ప్రజల అభిప్రాయాలను సేకరించిది. ప్రస్తుతం ఈ పర్యటనతో సిద్ధాపూర్ సమస్య మరోసారి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దృష్టిని తీసుకెళ్లడానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డంపింగ్ యాడ్ వ్యతిరేక పోరాట జయంతి యాక్షన్ కమిటీ పూర్వం వద్దే బాలయ్య బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రెడ్యా నాయక్, నరేష్ నాయక్, యువకులు గ్రామస్తులు తండా పెద్దలు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ బాధితులకు అండగా ఎంపీ డీకే అరుణ..

కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో భేటీ
డంపింగ్ యార్డ్ తరలింపుపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి సమస్య
పర్యావరణ, ప్రజారోగ్య అంశాలపై కేంద్ర మంత్రికి వినతిపత్రం
సీపీసీబీ ప్రత్యేక తనిఖీ కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి





**కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ బాధితులకు అండగా నిలుస్తూ, ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి సుదీర్ఘంగా చర్చించి వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) ఘన వ్యర్థాల నిర్వహణ (ఆజీవీ) ప్లాంట్‌ను ఇతర ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రిని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.641 (02-07-2026) ద్వారా సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 252, 278, 361లలోని 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె వివరించారు. ఈ భూమిలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కు అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఇదే భూమిని ఈకో-టౌన్ (ఐ౫-శీఙ) ప్రాజెక్టు కోసం ప్రతిపాదించిన విషయాన్ని కూడా కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. జీవో ఎంఎస్ నెం.111 (1996) ప్రకారం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమలు లేదా కార్యకలాపాలు చేపట్టరాదని నిబంధనలు ఉన్నాయని ఆమె వివరించారు. ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ప్రాంతం చుట్టూ దాదాపు 50 గ్రామాలు ఈ జీవో పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు కలుషితమై ప్రజల తాగునీరు, ఆరోగ్యం, రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు పెద్దఎత్తున నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తున్నారని పేర్కొంటూ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2016 మరియు ఈఐఏ (ఐ౫ు) నోటిఫికేషన్--2006 నిబంధనల ప్రకారం ఈ ప్రాజెక్టును పునఃసమీక్షించాలని కేంద్రాన్ని కోరారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలను నేరుగా తెలుసుకునేందుకు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (ఖాఐదీ) ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కూడా కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఎంపీ డీకే అరుణ అభ్యర్థించారు. స్థానిక రైతులు, గ్రామస్తుల ఇబ్బందులు, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంలో తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి చేశారు.

# మన్సూరాబాద్‌లో ఘనంగా జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి -- శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 04(ప్రజాజ్యోతి)** మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మన్సూరాబాద్ విజయశ్రీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని రఘువీర్ రెడ్డికి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, "యువత ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు రావడం అభినందనీయం. జక్కిడి రఘువీర్ రెడ్డి ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి, సామాజిక సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, మరెన్నో విజయాలు కలగాలని కోరుకుంటున్నాను. ప్రజలకు మరింత చేరువై సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. అనంతరం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రఘువీర్ రెడ్డికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై రఘువీర్ రెడ్డిని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మియాపూర్ డివిజన్ లో సర్ కార్యక్రమాలను పరిశీలించిన సంగీత వీరేందర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ఓటర్ క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో సర్ జరుగుతున్న ఓటర్ ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ వార్డ్ కమిటీ మెంబర్ సంగీత వీరేందర్ గౌడ్. మంగళవారం మియాపూర్ డివిజన్ లోని విడియా కాలనీ, ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్, జేపీ నగర్ కమిటీ హాల్ లోని పలు కేంద్రాలలో పరిశీలన చేసి ఓటర్ నమోదు ప్రక్రియ ఎంతవరకు జరిగింది, ఇంకా ఎంత మంది నమోదుకు రానివారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 10 వ తేదీ లోగా ప్రతి ఒక్కరూ తప్పనిసరి గా ఓటరు నమోదు ప్రక్రియ ను వినియోగించుకోవాలని తెలియజేశారు. సర్ కార్యక్రమ నిర్వాహక కేంద్రం లో బిల్ ఓ లు, బిల్ ఏ లు పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి, టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్రహ్మానందం నాగరాజు, అజయ్ రెడ్డి, ఉయ్యూరు రామారావు, కాలనీవాసులు మహేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడిగా రాజ్‌బొల్లారం పాషా నియామకం



**మేడ్చల్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా రాజ్‌బొల్లారంకు చెందిన మహ్మద్ పాషా మియా (రాజ్‌బొల్లారం పాషా)ను నియమించారు. ఈ మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ ఎం.డి. ఖాజామొయినుద్దీన్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. టీపీసీసీ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ, మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ సమ్మతితో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌బొల్లారం పాషా మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ వర్గాలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని చెప్పారు.

# ఏ-బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడిగా రహ్మత్ అలీ నియామకం



**మేడ్చల్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో అత్వెల్లికి చెందిన మహమ్మద్ రహ్మత్ అలీని ఏ-బ్లాక్ మైనార్టీ అధ్యక్షుడిగా మంగళవారం నియమించారు. ఈ మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ ఎం.డి. ఖాజామొయినుద్దీన్ నియామక పత్రాన్ని అందజేశారు. టీపీసీసీ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ, మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ సమ్మతితో ఈ నియామకం జరిగినట్లు లేఖలో పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రహ్మత్ అలీకి సూచించారు. ఈ సందర్భంగా రహ్మత్ అలీ మాట్లాడుతూ.. తనకు మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ మైనారిటీ అధ్యక్ష పదవిని ఇచ్చినందుకుగాను జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ అయూబ్ ఖాన్, ఎండి ముక్తార్, సయ్యద్ అబెద్, అబ్దుల్ రెహమాన్, వసీం, నడికొప్పు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు పార్నంది నర్సింగరావును పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్ట్ 4, (ప్రజాజ్యోతి):** చిలకనగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు పార్నంది నర్సింగ్ రావు ఎల్బీ నగర్‌లోని అగస్త్య హాస్పిటల్ లో హ్యాండ్ సర్జరీ చేయించు కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నర్సింగ్ రావు కి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చికిత్సకు అయ్యే ఆసుపత్రి బిల్లులో కూడా వీలైనంత మేర తగ్గింపు కల్పించేలా హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు ఉద్యమ కారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నర్సింగరావు ఈరెల్లి రవీందర్ రెడ్డి చేర్యాల శ్రీనివాస్ శనిగరం తిరుమలేష్ గడ్డం పాపిరెడ్డి ఫోటోల రాజు తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ సంతోష్ మృతికి సిపిఐ నేతల నివాళి. పార్టీకి తీరని లోటని పేర్కొంటూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ.



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 4(ప్రజాజ్యోతి )** కామ్రేడ్ సంతోష్ మరణం దురదృష్టం. గుబురు గుట్ట శాఖ సహాయ కార్యదర్శి యువజన నాయకుడు అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ సంతోష్ మృతదేహానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషిచేసి పార్టీ విధేయుడిగా పనిచేసిన ఒక యువకుడు కోల్పోవడం పార్టీకి తీరని నష్టమని సిపిఐ నాయకులు అన్నారు. వారికి వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నామని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యేసు రత్నం, ఏ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శులు రాములు, హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు ప్రవీణ అధ్యక్షులు బాబు, శాఖ కార్యదర్శులు కొండయ్య వెంకటేష్, సిపిఐ నాయకులు ఇమామ్ యాదగిరి వెంకటేష్ అరవింద్ శ్రీకాంత్ జంబు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ రాయ్ దర్శకత్వం వహించిన ఓహ్ మై డాగ్ ట్రైలర్ విడుదల

**పంకజ్ త్రిపాఠి నటించిన హృద్యమైన కుటుంబ వినోద చిత్రం ఆగస్టు 7న థియేటర్లలో విడుదల కానుంది**




**శేరిలింగంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** గతంలో ప్రశంసలు పొందిన ఓ మై గాడ్ 2 చిత్రానికి దర్శకత్వం వహించిన అమిత్ రాయ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఓహ్ మై డాగ్ ఆగస్టు 7న థియేటర్లలో విడుదల కానుంది.బాబులాల్ బిస్కోప్,థింకింగ్ హాట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ల క్రింద అమిత్ రాయ్, రాజేష్ భరద్వాజ్,సనా వార్సీ నిర్మించిన ఓహ్ మై డాగ్ చిత్రంలో మాహీ రాయ్,పంకజ్ త్రిపాఠి,గీతా అగర్వాల్ శర్మ, రాజేష్ కుమార్,పవన్ మల్హోత్రా, సులభ్యాన బారువా,విజయ్ మిశ్రాలతో పాటు ఆస్కార్ మరియు బ్రూనో అనే శునకాలతో కలిసి 250కి పైగా కుక్కలు నటించాయి.ఒక చిన్నారికి, ఒక కుక్కకు మధ్య ఉన్న అసాధారణ బంధం చుట్టూ తిరిగే ఈ చిత్రం,అన్ని వయసుల ప్రేక్షకులకు భావోద్వేగభరితమైన, సంపూర్ణమైన సినిమా అనుభూతిని అందిస్తుందని వాగ్దానం చేస్తోంది.అద్భుతమైన స్పందనను అందుకుంటున్న ట్రైలర్, మనుషులకు,వారి నాలుగు కాళ్ల సహచరులకు మధ్య ఉన్న అసాధారణ అనుబంధాన్ని హైలైట్ చేస్తూ, చిత్రంలోని హృద్యమైన భావోద్వేగాలు, హాస్యం, ఆశ మరియు ఆప్యాయతల సమ్మేళనాన్ని అందంగా ఆవిష్కరించింది. కేవలం ఒక కుటుంబ వినోద చిత్రం కంటే ఎక్కువగా,ఓహ్ మై డాగ్ జంతువులతో దయ,కరుణ,శాంతియుత సహజీవనం వంటి శక్తివంతమైన సందేశాన్ని అందిస్తుంది.ఈ సినిమా గురించి దర్శకుడు అమిత్ రాయ్ మాట్లాడుతూ...ఓహ్ మై డాగ్ చిత్రంతో ప్రతి కుటుంబానికీ హత్తుకునే ఒక కథను చెప్పాలనుకున్నాను. నమ్మకం,అమాయకత్వం, అచంచలమైన విధేయతపై నిర్మించబడిన బిడ్డకు, కుక్కకు మధ్య బంధం అత్యంత స్వచ్ఛమైన ప్రేమ రూపాలలో ఒకటి. ఈ సినిమా ద్వారా ప్రేక్షకులను నవ్వించి,ఏడ్పించి, కేవలం జంతువుల పట్లే కాకుండా ఒకరి పట్ల ఒకరు కూడా మరింత దయతో థియేటర్ నుండి బయటకు వెళ్లేలా చేయాలని మేము ఆశిస్తున్నాము అని అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

**సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**నూతన సీఐ నాగార్జున రెడ్డి సన్మానించిన సర్పంచులు బోకుల శ్రీరాములు,గోవింద్ నాయక్,కొర్ర శాంతి విష్ణు నాయక్**

**కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. మంగళవారం కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని సర్పంచులు బోకుల శ్రీరాములు,గోవింద్ నాయక్,కొర్ర శాంతి విష్ణు నాయక్ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలని,యువత పెడదోవ పట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సిఐని కోరినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగారం సురేష్ గౌడ్,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యవంతమైన బాలికలే... ఆరోగ్య భారతానికి బలమైన పునాది

**నాగవారంలో దాదాపు 400 మంది విద్యార్థినులకు ఆరోగ్య--పరిశుభ్రతపై చైతన్యం ౹ 250 శానిటరీ హైజీన్ కిట్ల పంపిణీ ౹ ఆర్ఎస్ హాస్పిటల్ సేవలకు ప్రశంసలు**

**ప్రజాజ్యోతి ప్రతినిధి నాగవారం, ఆగస్టు 4:** భావి భారత నిర్మాణంలో బాలికల ఆరోగ్యం అత్యంత కీలకమనే సందేశంతో నాగవారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య--పరిశుభ్రత అవగాహన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ ప్రసూతి, స్త్రీరోగ నిపుణురాలు, లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స వైద్యురాలు డాక్టర్ దీప్తి దండమూడి ఆధ్వర్యంలో, ఆర్ఎస్ హాస్పిటల్ అండ్ డయాగ్నస్టిక్స్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
యుక్తవయసులో పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం, రక్తహీనత నివారణ, శారీరక--మానసిక ఆరోగ్యం, సంతానోత్పత్తి ఆరోగ్యంపై విద్యార్థినులకు డాక్టర్ దీప్తి దండమూడి సమగ్ర అవగాహన కల్పించారు. రుతుక్రమం పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, అది ప్రతి మహిళ జీవితంలో సహజమైన ప్రక్రియ అని వివరించారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.విద్యార్థినులు అడిగిన అనేక ప్రశ్నలకు ఆమె శాస్త్రీయంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో సమాధానాలు ఇవ్వడంతో కార్యక్రమం ఎంతో ఆసక్తికరంగా సాగింది. ఆరోగ్యంపై అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 250 మంది విద్యార్థినులకు శానిటరీ హైజీన్ కిట్లు పంపిణీ చేశారు. ప్రతి బాలిక పరిశుభ్రత, ఆరోగ్యం, ఆత్మగౌరవం సమాజ అభివృద్ధికి మూలస్తంభాలని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఆర్ఎస్ హాస్పిటల్ అండ్ డయాగ్నస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ కుమారి అందించిన సహకారం విశేషమని పలువురు కొనియాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సామాజిక బాధ్యత, నివారణాత్మక వైద్య సేవల విస్తరణలో ఆమె చేస్తున్న సేవలను అభినందించారు.కార్యక్రమానికి సహకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్యానికి డాక్టర్ దీప్తి దండమూడి కృతజ్ఞతలు తెలిపారు. యుక్తవయసు బాలికలకు సరైన ఆరోగ్య విజ్ఞానాన్ని అందించడం ద్వారా




ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన భావితరాన్ని నిర్మించవచ్చని ఆమె పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఈ కార్యక్రమాన్ని హర్షిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని కోరారు. ఆరోగ్య విద్యతో పాటు అవసరమైన పరిశుభ్రత సామగ్రిని అందించడం ద్వారా బాలికల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో ఆర్ఎస్ హాస్పిటల్ అండ్ డయాగ్నస్టిక్స్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆదర్శప్రాయమని అభినందించారు.బాలికల ఆరోగ్యం కుటుంబానికి శక్తి... సమాజానికి సంపద... దేశానికి భవిష్యత్తు అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికీ చేరవేసింది.

# ప్రతి నీటి బొట్టు భవిష్యత్‌కు భరోసా

**వర్షపు నీటి సంరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెరగాలి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి**

**'క్యాచ్ ది రైన్'తో అవగాహన కార్యక్రమాలు**

**కమిషనర్ బి. యాదగిరి**



**చేవెళ్ల, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడవచ్చని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి అన్నారు. విద్యార్థుల్లో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు మంగళవారం చేవెళ్ల మోడల్ స్కూల్‌లో 'క్యాచ్ ది రైన్--వర్షపు నీటిని ఒడిసిపట్టుకుందాం' కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు వర్షపు నీటి సంరక్షణ ప్రాధాన్యాన్ని అర్థం చేసుకుని తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజంలోనూ అవగాహన కల్పించాలని సూచించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కమిషనర్ బి. యాదగిరి మాట్లాడుతూ.. ప్రతి నీటి బొట్టు అమూల్యమైనదని, వర్షపు నీటిని ఒడిసిపట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడవచ్చన్నారు. చిన్నప్పటి నుంచే నీటి సంరక్షణ అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. ప్రతి ఇంటిలో, ప్రతి పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణ చర్యలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వర్షపు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటి వృథా నివారణపై తమ ఆలోచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్లు ఉమేందర్ సింగ్, నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురపాలక సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ హబ్సిగూడ ఏఈ ఆధ్వర్యంలో ప్రజా బాట

**ఉప్పల్,ఆగస్ట్4(ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ఉదయం హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని బిగ్ పార్క్ ఏరియా,వి ఎస్ టి కాలనీ, నాచారం,హబ్సిగూడ ఏఈ గణేష్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పై కాలనీ వాసులను అడిగి, వివరించి పరిష్కారం చూపించారు.వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా లాంటి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డిఈ సుబ్బారావు, ఎస్ సి హబ్సిగూడ వెంకన్న, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కత్బుల్లాపూర్ ఆగష్టు 4(ప్రజాజ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే శుభ కార్యక్రమాలు, బోనాల పండుగ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కత్బుల్లాపూర్ ఆగష్టు 4(ప్రజాజ్యోతి )** కత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద గార్ల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. అదే విధంగా పలు శుభ కార్యక్రమాలలో, బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురూ ఆహ్వానించారు.

# పేదలకు ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ: బిఆర్ఆర్ ఫౌండేషన్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 4 ప్రజా జ్యోతి:** బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని భారత్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి హాజరై, నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయించి వారికి కండ్ల అద్దాలు గుర్తించి అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి పేదవాడికి ఆరోగ్యం చాలా అవసరమని వాళ్లు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక పరిస్థితుల కారణంగా కార్పొరేట్ వైద్యం చేయించుకోలేరు కావున వారికి ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి కావలసిన మెడిసిన్స్ పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం భారత్ గార్డెన్ లో 116 మందికి, ఉప్పరిగూడ గ్రామంలో 94 మందికి, యాచారంలో 85 మందికి, తుర్కయంజాల్ మున్సిపాలిటీలో 106 మందికి ఉచిత కళ్ళద్దాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ సర్పంచ్ బోసుపల్లి శ్రీవేణి నందకుమార్, బూడిద నర్సింహారెడ్డి, మడుపు గోపాల్, పూన్నం రాము, బోసుపల్లి చంద్రశేఖర్, గౌరిగి రమేష్, లింగారెడ్డి, సద్దాం, వట్టిపెల్లి రాంరెడ్డి, మాచర్ల శంకర్, జుబూర్ కుమార్, శివ , తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపిటిసి బొంతల రవీందర్ రెడ్డి**



**కొత్తూర్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి బొంతల రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్ నాయక్,నాయకులు విష్ణు నాయక్,మల్లికార్జున్ రెడ్డి, శ్రీధర్,శ్రీకాంత్,జైపాల్ నాయక్, కుమార్ నాయక్,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో అక్రమ కేసులు..

**నేడు విచారణకు హాజరైన శివసేనా రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి**

**నాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేంద్రం అక్రమ ఈడీ కేసులు**

**నిరసిస్తూ బషీర్ బాగ్ ఈడీ ఆఫీసు ఎదుట ధర్నా .. యూత్ కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు**

**ఇవాళ కేసు విచారణకు హాజరైన శివసేనా రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నేతలు**



**ఉప్పల్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి):** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడేళ్ల క్రితం పెట్టిన అక్రమ ఈడీ కేసులను నిరసిస్తూ నాడు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. బషీర్ బాగ్ లోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆఫీసు ఎదుట శాంతియుతంగా చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నాటి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి తో పాటు అనేక మంది యూత్ కాంగ్రెస్ నేతలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది. ఈ కేసు విచారణ సందర్భంగా ఇవాళ హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నాంపల్లి కోర్టుకు హాజరవ్వడం జరిగింది. ఈ కేసు విచారణకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివ సేనా రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, ప్రేమ్, అడ్వకేట్, ఖైరతాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరిధర్, మామిడి రుషికేశ్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# విదేశాలకు పారిపోయిన నేరస్తులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో**

**2021-2026 మధ్య 36 దేశాల నుంచి స్వదేశానికి 274 మంది పరారీ నేరస్థుల తరలింపు**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** విదేశాలకు పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో 2021 నుంచి 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను భారత్‌కు తిరిగి తీసుకువచ్చారు.నేరస్థులకు తగిన శిక్ష పడేలా చూసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018లో పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల చట్టాన్ని తీసుకువచ్చారు.హోం మంత్రి అమిత్ షా దిశానిర్దేశంలో పరారీ నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు, నేరస్థులను స్వదేశానికి రప్పించే ప్రక్రియను వేగవంతం చేసేందుకు సాంకేతికత,ఇంటెలిజెన్స్ ఆధారిత సమగ్ర వ్యవస్థను భారత్ అభివృద్ధి చేసింది.2014కు ముందు దేశంలో నేరస్థుల అప్పగింత వ్యవస్థ చాలా పాతబడిపోయి బలహీనంగా ఉండేది.ఆ సమయంలో భారత్‌కు కేవలం 37 దేశాలతో మాత్రమే అప్పగింత ఒప్పందాలు ఉండేవి.ఆర్థిక నేరస్థులను శిక్షించడానికి లేదా వారి ఆస్తులను జప్తు చేయడానికి ఎటువంటి ప్రత్యేక చట్టాలూ లేవు. 2004 నుంచి 2013 మధ్య కాలంలో ఏడాదికి సగటున కేవలం నలుగురు నేరస్థులను మాత్రమే భారత్‌కు తీసుకురాగలిగారు. అంతేకాకుండా 110 అప్పగింత విజ్ఞప్తులు పెండింగ్‌లోనే ఉండిపోయాయి.దీనికి తోడు అసంపూర్ణమైన పత్రాలు,నెమ్మదిగా సాగే ప్రక్రియ అప్పగింత వ్యవస్థను క్లిష్టతరం చేశాయి.దీనివల్ల తరచూ విదేశీ కోర్టులు భారత్ అభ్యర్థనలను తోసిపుచ్చేవి.డబుల్ జియోపర్డీ (ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించకపోవడం),డ్యూయల్ క్రిమినాలిటీ (రెండు దేశాల్లోనూ నేరంగా పరిణగించే చర్య) వంటి న్యాయపరమైన అడ్డంకులు కూడా ఈ ప్రక్రియను ఆలస్యం చేసేవి. హోం మంత్రిత్వ శాఖ,ఇతర విభాగాల మధ్య సరైన సమన్వయం,ఏకీకృత వ్యూహం లేకపోవడం వల్ల పరారీలో ఉన్నవారిపై సమాచారాన్ని పంచుకోవడం,వారి ఆచూకీని గుర్తించడం,రెడ్ కార్నర్ నోటీసులను జారీ చేయడం వంటివి కూడా నెమ్మదిగా సాగాయి.విదేశాలకు పారిపోయిన నేరస్థులను స్వదేశానికి రప్పించే అంశంలో గత ప్రభుత్వాలకు రాజకీయ




సంకల్పం లోపించిన నేపథ్యంలో మోదీ ప్రభుత్వం పరారీ నేరస్థుల అప్పగింతను ఒక జాతీయ ప్రాధాన్యత గా మార్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పరారీ నేరస్థులపై మూడు సూత్రాల వ్యూహాన్ని (ప్రపంచవ్యాప్త ఆపరేషన్లు, బలమైన సమన్వయం, చురుకైన దౌత్యం) అమలు చేస్తున్నారు.పరారీ నేరస్థుల అంశం దేశ సార్వభౌమాధికారం, ఆర్థిక స్థిరత్వం, శాంతిభద్రతలు, జాతీయ భద్రతలతో ప్రత్యక్షంగా ముడిపడి ఉందని హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

# లిఫ్ట్ ప్రమాదం లో మహిళ మృతి

**శేరిలింగంపల్లి,ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదుదారుడు దాడి శ్రీనివాస్ తండ్రి శంకర్ వయస్సు 46 కులము లంబాడి ఎస్ టి సెక్యూరిటీ గార్డ్ అపర్ణ జినీత్, గ్రామము ఎస్సీ కాలనీ నల్లగండ్ల, శేరిలింగంపల్లి, వారి సొంత గ్రామం కుల్కచర్ల మండలము గ్రామము, వికారాబాద్ జిల్లా వారు తెలిపిన వివరాల ప్రకారం...తనకు తన భార్య అనసూయ (వయస్సు 43 సంవత్సరాలు)తో 2000 సంవత్సరంలో వివాహం జరిగిందని,వారికి ముగ్గురు సంతానం ఉన్నారని ఫిర్యాదుదారుడు తెలిపాడు.తేదీ 04-08-2026 ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో, తన మేనమామ ధాడి గోవింద్ (తండ్రి: దుల్యా నాయక్) తలకు గాయం కావడంతో చందానగర్‌లోని అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, చాట్వాజ్ మెన్షన్ అపార్ట్‌మెంట్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుసుకుని, తాను తన భార్య అనసూయతో కలిసి పరామర్శించడానికి వెళ్లినట్లు తెలిపాడు.అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్న తర్వాత తాను లిఫ్ట్ బటన్ నొక్కగా, లిఫ్ట్ తలుపులు తెరుచుకున్నాయని, ముందుగా తాను లిఫ్ట్‌లోకి ప్రవేశించినట్లు తెలిపాడు. అనంతరం తన భార్య అనసూయ లిఫ్ట్‌లోకి ఎక్కుతున్న సమయంలో ఒక కాలు లిఫ్ట్ లోపల పెట్టి, మరో కాలును లోపలికి తీసుకువస్తుండగానే, లిఫ్ట్ తలుపులు పూర్తిగా మూసుకోకముందే అకస్మాత్తుగా లిఫ్ట్ పైకి కదలడం ప్రారంభించిందని తెలిపాడు.దీంతో ఆమె లిఫ్ట్,ప్రవేశ ద్వారం మధ్య ఇరుక్కుపోయి నడుము భాగంతో పాటు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిందని తెలిపాడు.తాను సహాయం కోసం కేకలు వేయగా,అపార్ట్‌మెంట్ నివాసితులు మరియు సమీపంలోని ఇతరులు అక్కడికి చేరుకుని అనసూయను లిఫ్ట్‌లో నుంచి బయటకు తీసి వెంటనే చికిత్స నిమిత్తం చందానగర్‌లోని అర్చనా ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారని తెలిపాడు.అనంతరం
తన కుమార్తె ఆమెను చికిత్స కోసం నిజాంపేటలోని హోలిస్టిక్ హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్లు తెలిపాడు.ఈ సంఘటన అనంతరం, ప్రమాదం జరిగిన సమయంలో లిఫ్ట్ మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయని తనకు తెలిసిందని తెలిపాడు.లిఫ్ట్ నిర్వహణ సాంకేతిక నిపుణుడు అనిల్ కుమార్ ప్రధాన విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా,అలాగే నివాసితులకు హెచ్చరికగా ఎటువంటి కాషన్ బోర్డు లేదా వార్నింగ్ బోర్డు ఏర్పాటు చేయకుండా మరమ్మత్తు పనులు నిర్వహించాడని ఆరోపించాడు.అదేవిధంగా, లిఫ్ట్ టెక్నీషియన్ అనిల్ కుమార్ నిర్లక్ష్యపూరిత అజాగ్రత్త చర్యలతో పాటు అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు రామ్ రెడ్డి, యోగేందర్, వెంకట్



రెడ్డి,లిఫ్ట్ మెయింటెనెన్స్ కంపెనీ యజమాన్యం జాన్సన్ అలివేటర్స్... నివాసితుల భద్రతను నిర్ధారించడంలో విఫలమైన నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగి తన భార్య మరణించిందని పేర్కొంటూ,బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**తల్లారం ప్రాథమిక పాఠశాలలో యూనిఫాంల పంపిణీ**

**ప్రీ--ప్రైమరీలో పిల్లలను చేర్పించాలని సర్పంచ్ పిలుపు**

**చేవెళ్ల, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని తల్లారం గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీప్రసన్న శేఖర్ అన్నారు. చేవెళ్ల మండలం తల్లారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి కేంద్రిత బోధన జరుగుతోందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, గ్రామ ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో గ్రామంలో ప్రీ--ప్రైమరీ స్కూల్ ప్రారంభమైనందున నాలుగేళ్లు పైబడిన చిన్నారులందరికీ అందులో ప్రవేశాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రమేష్, గ్రామ కార్యదర్శి రోషన్, యువకుడు సురేష్, ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయుడు కృష్ణయ్య, ప్రీ--ప్రైమరీ స్కూల్ ఆయా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు4,(ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ యం యం సి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ కమిషనర్ విజయ్ కృష్ణా రెడ్డి (ఐఏఎస్ ),జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ఐఏఎస్ పాల్గొని, నగరాన్ని మరింత పచ్చదనం తో తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,"ఒక్కో వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలం. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా అందరి బాధ్యత"అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు రూ.3.70 లక్షల ఎల్ ఓ సిలు అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** పేద కుటుంబాలకు వైద్య చికిత్స అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ.3 లక్షల 70 వేల విలువైన లెటర్స్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించి, మంగళవారం తన నివాస కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు.తిరుమలగిరి మండలంలోని పెద్ద తోకట్ట ప్రాంతానికి చెందిన కైతోజ్ భీంరాజ్ కుమారుడు అనీల్ కుమార్ వైద్య చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆయనకు రూ.2.50 లక్షల విలువైన ఎల్ ఓ సి అందజేశారు.అలాగే వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలం, పుట్టపహాడ్ గ్రామానికి చెందిన మహమ్మద్ జసీర్ కుమార్తె మహమ్మద్ హిఫ్రా వైద్య చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరగా, ఆమెకు రూ.1.20 లక్షల విలువైన ఎల్ ఓ సి మంజూరు చేయించి అందజేశారు.బాధిత కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఈ ఆర్థిక సాయాన్ని అందేలా కృషి చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తమ పిల్లల వైద్య చికిత్సకు చేయూతనందించిన ముఖ్యమంత్రికు, అలాగే ప్రత్యేక కృషి చేసి ఎల్ఓసిలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే శ్రీగణేష్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పోచమ్మ దేవాలయాల అభివృద్ధికి రూ.10.48 లక్షలు.. మైనంపల్లికి ఘన సన్మానం

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్**



**అల్వాల్, ఆగస్టు 4 ప్రజా జ్యోతి** యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్‌లోని భార్గాపేట్, భారత్ నగర్ పోచమ్మ దేవాలయాల పరిసరాల్లో రూ.10.48 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. మాజీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవతో బోనాల మహోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా సీసీ కాంక్రీట్ బెడ్, సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేశారు.గతంలో కూడా పోచమ్మ దేవాలయాల నిర్మాణానికి తన సొంత నిధులతో సహకారం అందించిన మైనంపల్లి హనుమంతరావు, మరోసారి దేవాలయాల అభివృద్ధికి చొరవ తీసుకుని పనులను మంజూరు చేయించి పూర్తి చేయించినందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ నాయకులు, బస్తీ వాసులు ఆయనకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ అభివృద్ధి పనుల కోసం భార్గాపేట్ యువకులు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్‌ను సంప్రదించగా, ఆయన వెంటనే మైనంపల్లి హనుమంతరావుకు విషయం తెలియజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన మంజూరై పూర్తయ్యేలా కృషి చేశారని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం, దేవాలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ముందుంటుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాజ్, బొడ్డు శ్రీనివాస్ యాదవ్, శ్రావణ్, గోమారం అంజిరెడ్డి, అల్లి మల్లేష్, ఎన్ను వెంకట్ రెడ్డి, అల్లి పండు, ఆసిఫుల్లా ఖాన్, అల్లి సత్యనారాయణ, సయ్యద్ అస్లాం, రజనీకాంత్, తివారి, సుభేదార్ యాదవ్, ఖలీల్, మోహన్ రావు, జయంత్, శ్రీకాంత్, శామ్యూల్, ప్రవీణ్, భరత్, రాజ్ కుమార్‌తో పాటు భార్గాపేట్, భారత్ నగర్ బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుమ్మరిగూడ గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

ఎల్లమ్మ బోనాలు అత్యంత వైభవంగా నిర్వహణ.
భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు.
వేలాది మంది భక్తులు.. గ్రామమంతా పండుగ శోభ
ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్ పోనేమోని శ్రీశైలం



**షాబాద్ఆగస్టు 4 (ప్రజాజ్యోతి )** కుమ్మరిగూడ గ్రామంలో శ్రీ ఎల్లమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధులన్నీ పండుగ వాతావరణంతో కళకళలాడగా, డప్పు, మంగళ వాయిద్యాలు, జానపద కళారూపాలు, భక్తి గీతాల మధ్య నిర్వహించిన భారీ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ పోనేమోని శ్రీశైలం, ఉపసర్పంచ్ భరత్, వార్డు సభ్యులు దేశమల్ల యాదయ్య, మహేందర్, నవీన్, శ్రీనివాస్, ఆంధ్రమ్మతో పాటు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేతన రమేష్, మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు పోచయ్య, దేశమల్ల అరుణ ఆంజనేయులు, నక్క శ్రీనివాస్ గౌడ్, మంచానీనారాయణరెడ్డి, కొత్తపల్లివెంకటరెడ్డి, సునిగంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. కురుమ సంఘం నాయకులు పెద్ద కురువ మ్యాగూడెం హనుమంతు, క్యామ నారాయణ, పెద్దేటినరేందర్, మల్లయ్య, రవి, గవ్వల రాజేందర్, మహేందర్, సందీప్, కృష్ణ, శ్రీనివాస్ నరేష్, లింగం, సాయి, నందు, రాజు, శివశంకర్, కార్తీక్, రమేష్, గణేష్ తదితరులు ఉత్సవాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో రంగురంగుల బోనాలను తలపై మోసుకుని భక్తి పారవశ్యంతో ఆలయం వరకు భారీ ఊరేగింపుగా వెళ్లారు. "జై ఎల్లమ్మ తల్లి", "జై జై ఎల్లమ్మ తల్లి" నినాదాలతో గ్రామమంతా మార్మోగింది. గ్రామానికి చెందిన ఆడపడుచులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సమక్షంలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. అమ్మవారి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబాల ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు కళాకారుల విన్యాసాలు, జానపద నృత్యాలు, భక్తి సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగకు మరింత శోభ తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో రాత్రివేళ ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయింది. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్య సహాయం, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామ యువకులు, స్వచ్ఛంద సేవకులు నిరంతరం సేవలు అందించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన ప్రసాదం, పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం పంపిణీ చేయగా వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారుల కోసం తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయంగా నిలిచింది. ఉత్సవాల్లో మహిళల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు అమ్మవారి వేషధారణలో పాల్గొని భక్తులను ఆకట్టుకోగా, యువత సంప్రదాయ డప్పు నృత్యాలతో ఉత్సాహాన్ని నింపారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు, పూలతోరణాలు, రంగవల్లులు భక్తులను ఆకర్షించాయి.
గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బోనాలు
గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉత్సవాలను నిర్వహించడం విశేషం. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, పాడి పంటల సమృద్ధి నెలకొనాలని కోరుకుంటూ, ప్రతి ఏడాది మరింత వైభవంగా బోనాల ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచి గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# మద్దూర్, హైతాబాద్ గ్రామాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు





**షాబాద్ ఆగస్టు 5 (ప్రజాజ్యోతి )** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో సందర్భంగా ప్రభుత్వ ఐసీడీఎస్ (ఐసిడిఎస్) పథకం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో, జిమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ బాల వైద్య విభాగం సంయుక్తంగా షాబాద్ మండలంలోని మద్దూర్, హైతాబాద్ గ్రామాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మద్దూర్ గ్రామంలో సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైతాబాద్ గ్రామంలో సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిమ్స్ బాల వైద్య విభాగాధిపతి, ప్రొఫెసర్ డా. మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ... శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం అత్యంత అవసరమని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి, శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది వేస్తాయని వివరించారు. మెడికల్ ఆఫీసర్ డా. శివాని తల్లిపాల వల్ల తల్లికి, బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, తల్లిపాలను ఆపకుండా రెండేళ్ల లేదా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగించడం వల్ల కలిగే ప్రయోజనాలపై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం డా. సుచి, డా. లహరి, డా. అక్షిత (పీ.జీ. స్కాలర్స్) తల్లులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. మద్దూర్ గ్రామంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ దుర్గ, అంగన్‌వాడీ టీచర్లు గౌరమ్మ,నీలా,విజయ సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో 13 మంది గర్భిణీలు, 26 మంది బాలింతలు, 11 మంది మహిళలు, 27 మంది చిన్నారులు పాల్గొన్నారు. హైతాబాద్ గ్రామంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీమతి దుర్గ, మెడికల్ ఆఫీసర్ డా. శివాని ఆధ్వర్యంలో ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ సమక్షంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో 5 మంది గర్భిణీలు, 7 మంది బాలింతలు, 12 మంది చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైద్య బృందం గర్భిణీలు, బాలింతలకు శిశు సంరక్షణ, తల్లిపాల సరైన విధానం, పరిశుభ్రత, పోషకాహారం, టీకాల ప్రాముఖ్యత, ప్రసవానంతర ఆరోగ్య సంరక్షణపై పలు సూచనలు అందించింది. గ్రామీణ ప్రాంత మహిళలు ఆసక్తిగా పాల్గొని వైద్యులను ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, తల్లిపాలు ప్రతి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన ఆహారమని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశువుకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ మహిళల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు, శిశువుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# వైభవంగా ఎల్లమ్మ బోనాలు

బోనాల సందడితో కళకళలాడిన అంతారం
ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు





**చేవెళ్ల, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. డప్పు దరువులు, బోనాల ఊరేగింపులతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు మోసుకుంటూ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు దరువులకు అనుగుణంగా పోతరాజులు చేసిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. డప్పుల మోతకు గ్రామ వీధులన్నీ మారుమోగగా, బోనాల ఊరేగింపు కనులపండువగా సాగింది. ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి కటాక్షంతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పచ్చదనంతో కళకళలాడాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రతి వీధి భక్తి గీతాలు, డప్పు దరువులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉత్సవాలు గ్రామంలో ఐక్యత, సంప్రదాయ సంస్కృతి, భక్తి భావాలకు ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జుట్టు సుధాకర్, నాగారం ప్రవీణ్, జుట్టు జయమ్మ, నాగారం బాలకృష్ణ, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ నగర్--మానస సరోవర్ హైట్స్ సీసీ రోడ్డు నిర్మాణానికి వినతి

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌కు స్థానిక నాయకుల విజ్ఞప్తి



**అల్వాల్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి** అల్వాల్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ నగర్ నుండి మానస సరోవర్ హైట్స్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ (జెడిసి) సంచిత్ గంగ్వార్కు స్థానిక నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరమని, వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మొహ్సిన్, తాజ్ బాయి, జేడీ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

రాజకీయ పార్టీలతో ఆర్డీఓ పార్థసింహారెడ్డి సమీక్ష




**చేవెళ్ల, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్డీవో పాల్గొని మాట్లాడుతూ...ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరు, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలంటే రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆర్డీఓ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ఐఆర్ అమలుపై పలు సూచనలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, వివిధ శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువులకు అమృతం లాంటిది తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ప్రొఫెసర్ డాక్టర్ రమ్యకృష్ణ





**నందిగామ ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి)** పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టడం ప్రారంభించాలి, తొలి ఆరు నెలలలోనే కాలంలోనే తల్లిపాలు మాత్రం ఇవ్వాలి తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా లాంటిది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతాయని వ్యాధుల నుండి సంరక్షిస్తాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు. నందిగామ మండలంలోని చేగూర్ లో జిమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజీ హాస్పిటల్ బాల వైద్య ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్యకృష్ణ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతోపాటు, నిరోధక శక్తిని అని అన్నారు తల్లిపాలు శిశువు ఆరోగ్య పరిరక్షణలో కూడా కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి లక్ష్మి, అంగన్వాడి టీచర్ మంజుల, శివ నీల, నర్మత వైద్య సిబ్బంది మహిళలు తత్తర్లు పాల్గొన్నారు.

# మంగాపురం కాలనీలో ఘనంగా బొంగు సంజీవరావు, రాజేశ్వర్‌రావు పంతులు జన్మదిన వేడుకలు

సన్మానం, మొక్కల నాటడంతో పర్యావరణ పరిరక్షణకు సందేశం



**అల్వాల్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ మంగాపురం కాలనీలో కాలనీవాసులు బొంగు సంజీవరావు (77), రాజేశ్వర్‌రావు పంతులు జన్మదిన వేడుకలను ఉద్యమకారులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ హాజరై జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంగు సంజీవరావు, రాజేశ్వర్‌రావు పంతులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా వారి చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సమాజానికి సేవలందించిన పెద్దలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బొంగు సంజీవరావు, రాజేశ్వర్‌రావు పంతులు జన్మదినాన్ని పురస్కరించుకుని వారిని సన్మానించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మొక్కలు నాటించినట్లు తెలిపారు. వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కల జ్యోతి శ్రీనివాస్ గౌడ్, పద్మ, జగన్నాథం, చంద్రశేఖర్, రమేష్ కుమార్, రాజిరెడ్డి, పరంజ్యోతి, రవిప్రసాద్ గౌడ్, ప్రేమ్‌రాజ్, భాస్కర్, లక్ష్మీనరసింహ, జనార్దన్‌రెడ్డి, టి. గోపాలరావు, దానాన తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**మైలార్దేవుపల్లిలో ఘనంగా బోనాల వేడుకలు**
**బోనాల వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు**



**రాజేంద్రనగర్, ఆగష్టు 04 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది.
ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైలర్ దేవ్ పల్లి పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. ఈ ఉదయం వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**
**మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లో వైభవంగా బోనాల పండుగ వేడుకలు**
**పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి,పార్టీ నాయకులు**




**రాజేంద్రనగర్, ఆగష్టు 04 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.
తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను కాటేదాన్, మైలార్దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వివిధ కాలనీల దేవాలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తిభావానికి బోనాల పండుగ నిదర్శనం. అమ్మవారి కృపాకటాక్షాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. కాలనీల్లో ప్రజలు పండుగను ఇంతటి ఉత్సాహంతో, సోదరభావంతో జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, నాయకులు రమేష్ ముదిరాజ్ , రాము యాదవ్ , రాఘవేందర్ యాదవ్ , రాజేష్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించడం బాధాకరం

**బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం**
**విద్యార్థులకు సీఎం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**క్రిమినల్ వేస్ట్ అనడం ఆత్మ గౌరవాన్ని కించపరచడమే**

**యాచారం, ఆగష్టు 04 (ప్రజాజ్యోతి):** ఆధునిక సాంకేతిక రంగంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులను అగౌరవపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరమని బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు.. విద్యార్థుల పట్ల క్రిమినల్ వేస్ట్ అని మాట్లాడడం విద్యార్థుల ఆత్మగౌరవాన్ని కించపరచడమే అన్నారు. వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ఇంజనీరింగ్ విద్యార్థులకు భేషరతుగా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మరోవైపు నిరుద్యోగులను విస్మరించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ ఆలస్యం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల భూములు పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని భూ సమస్యల విషయంలో పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**శామీర్ పేట్,ఆగష్టు 4( ప్రజాజ్యోతి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మంగళవారం శామీర్ పేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్టలో తల్లిపాల విధానం మరింత బలోపేతం చేద్దాం అనే అంశంపై ప్రపంచ తల్లిపాల వారోత్సవం--2026 సందర్భంగా ఐఏపీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్, ట్విన్ సిటీస్ బ్రాంచ్ ఆఫ్ ఐఏపీ (టీ సీ బీ- ఐ ఏ పీ), నేషనల్ నియోనాటాలజీ ఫోరం--తెలంగాణ స్టేట్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్విన్ సిటీస్ బ్రాంచ్ ఆఫ్ ఐఏపీ (టీ సీ బీ- ఐ ఏ పీ) అధ్యక్షుడు డా. రమేష్ బాబు దంపూరి ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్ర, ఆరోగ్యవంతమైన, స్థిరమైన సమాజ నిర్మాణంలో తల్లిపాల అవసరాన్ని విద్యార్థినులకు వివరించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డా. భాగ్యలక్ష్మి విద్యార్థినులకు విలువైన





సూచనలు అందించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. కె. అనిత కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, తల్లి, శిశు ఆరోగ్యంపై యువతలో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ వక్తృత్వ పోటీలో మొత్తం 20 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. ఈ పోటీలలో పూజిత ప్రథమ బహుమతిని, యజ్ఞశ్రీ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేయగా, పాల్గొన్న విద్యార్థినులందరికీ ధృవపత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎమ్, కీర్తి, ఎం. సరిత, సంధ్యారాణి, డా. అమ్ముల్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట్,ఆగష్టు 4 (ప్రజాజ్యోతి)** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన కీ.శే. బత్తిని ఈశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, అలాగే వాసగౌని గణేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు, తూంకుంట కు చెందిన ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించగా శామీర్ పేట కు చెందిన గడియారం మురళీధర్ శర్మ వారి కుటుంబ సభ్యులు బియ్యాన్ని అందించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# గొరిగె వెంకటేష్ కురుమ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు4,(ప్రజాజ్యోతి):** ఉప్పల్‌కు చెందిన బీజేపీ జనరల్ సెక్రటరీ, ఉప్పల్ జోన్ కురుమ యువత అధ్యక్షులు గొరిగె వెంకటేష్ కురుమ అకాల మరణం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి ఉప్పల్ కురుమ బస్తీ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంకటేష్ కురుమ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వెంకటేష్ కురుమ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన అకాల మరణం సమాజానికి తీరని లోటని విచారం వ్యక్తం చేస్తూ, భగవంతుడు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పరామం లో కల్చరల్ ప్రోగ్రామ్స్,, హ్యాండ్లూమ్ ఎక్స్పో



**ఉప్పల్,ఆగస్టు4,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో నిర్వహిస్తున్న హ్యాండ్లూమ్ ఎక్స్పో సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత చీరల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంటుంది. ఒరిస్సా ఇక్కత్, భాగల్పూరి, బెంగాల్ కాటన్ చీరలు, నారాయణపేట చీరలు ఆకర్షిస్తున్నవి. ఈరోజు సాయంత్రం యంపీ థియేటర్ లో నటరాజ నాట్య కళా కేంద్ర శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, గణపతి కౌతం, రామదాసు కీర్తనలు, భావములోన, అన్నమాచార్య కీర్తనలు, దుర్గే,తిల్లాన, రామాయణ శబ్దం, అంశాలను వైష్ణవి, ఆధ్య, శ్రీ దివిజ, ఆరాధ్య, ధృతి, సాయి రియన్షి, వైభవి, ప్రతీక్ష, శ్రీ శాన్వి, వార్షిత, భవ్య శ్రీ మొదలైన వారు ప్రదశించి మెప్పించారు.

# వ్యక్తిని దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు

**తహసిల్దార్ కార్యాలయం వద్ద వ్యక్తిపై దాడి ఘటన**

**యాచారం, ఆగష్టు 04 (ప్రజాజ్యోతి):** తహసిల్దార్ కార్యాలయం వద్ద కులం పేరుతో ఓ వ్యక్తిని దూషించిన ఘటనలో ఆరుగురు వ్యక్తులపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు యాచారం పోలీసులు మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లికి చెందిన కొర్ర రాజు ఈ నెల 3న మధ్యాహ్నం 3:30కు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉండగా మిరాభాయి నరేందర్ రెడ్డి, మిరాబాయి శేఖర్ రెడ్డి, మలె అనంతరెడ్డి, మలె నారాయణరెడ్డి మరో ఇద్దరు వ్యక్తులు ఆయనపై దాడికి పాల్పడ్డారని మరోవైపు కులం పేరుతో దూషిస్తూ అవమానించారని చెప్పారు. వెంటనే అదే రోజు సాయంత్రం బాధితుడు పీఎస్ లో ఫిర్యాదు చేశారని చెప్పారు. ఫిర్యాదు మేరకు ఏసీపి రాజు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో విచారణ జరిపారని తెలిపారు. విచారణ అనంతరం కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# శంషాబాద్ సిద్ధంతిలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**రాజేంద్రనగర్, ఆగష్టు 04 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని సిద్ధాంతిలో అంగరంగ వైభవంగా ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు కొనసాగింది. ఈ ఫలహారం బండి వేడుకల్లో పెద్ద ఎత్తున నాయకులు కాలనీవాసులు భక్తులు పాల్గొని అమ్మవారి తొట్టెలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిద్ధంతిలోని వాడవాడన ఊరేగింపు కొనసాగిస్తూ డీజే సప్పుడు, యువత భక్తుల తీన్మార్ స్టెప్పులతో, పోతురాజుల విన్యాసాలతో ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి బోనాల పండుగ ఎంతో పవిత్రమైనదన్నారు. అమ్మవారి కృపకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లే విధంగా అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటాయన్నారు. బోనాల పండగ ఊరేగింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి కాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మంగళారం బోనాల ఏర్పాట్లపై కౌన్సిలర్ చేగురి అరుణ రామకృష్ణ గౌడ్ సమీక్ష

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**మొయినాబాద్ :ఆగస్టు 4(ప్రజా జ్యోతి )** ఆషాఢ మాసంలో నిర్వహించే తెలంగాణ సాంప్రదాయ బోనాల మహోత్సవాల నేపథ్యంలో పెద్దమంగళారం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను మొయినాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ చేగూరి అరుణ రామకృష్ణ గౌడ్ మంగళవారం సమీక్షించారు. గ్రామంలోని ప్రధాన అమ్మవారి ఆలయాన్ని సందర్శించి బోనాల ఉత్సవాల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, రహదారుల మరమ్మతులు, ఆలయ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. కౌన్సిలర్ చేగూరి రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని, మున్సిపాలిటీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఆలయ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించి పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖ



సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ధనరాజ్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

## ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం వెళ్లిన బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయడాన్ని ఖండించిన నాయకులు

**బోయిన్ పల్లి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని న్యూబోయిన్‌పల్లి మార్కెట్ సమీపంలోని సర్వే నెం.157/1 ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందన్న సమాచారంతో, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ భూముల ఆక్రమణపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ప్రజా సమస్యను ప్రస్తావించిన ప్రతిపక్ష నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఖర్కానా పోలీస్ స్టేషన్‌కు పిలిచి నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.ఈ కేసులో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్, సీనియర్ నాయకుడు గజ్జెల నాగేశ్, పార్టీ నాయకురాలు, సామాజిక కార్యకర్త గైనీ నివేదిత, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి , పీ. నళిని కిరణ్, మాజీ ఎన్నికైన సభ్యులు కె. పాండు రంగం యాదవ్ ,పీ. శ్యామ్ కుమార్ లను నిందితులుగా చేర్చినట్లు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, "ఇలాంటి కేసులకు భయపడేది లేదు.. వెనకడుగు వేసేది లేదు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. బీఆర్ఎస్ లీగల్ సెల్ సహకారంతో ఈ కేసును చట్టపరంగా ఎదుర్కొని, న్యాయస్థానంలో నిజానిజాలను




తేల్చుకుంటాం. కేసులు, నోటీసులు, ఒత్తిళ్లతో ప్రజల పక్షాన మా పోరాటాన్ని ఆపలేరు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజల హక్కులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం మా ఉద్యమం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

## అడ్డుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కౌన్సిలర్లు

**తాండూరు ఆగస్టు 4 ప్రజా జ్యోతి :-** తాండూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని అట్టి భూములను కాపాడాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్ ఇర్షత్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణంలోని సర్వే నెం. 135లో గల ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా రెవిన్యూ అధికారులు నిర్ధారించిన విధంగా తాండూర్ పట్టణంలోని సర్వే నెం.135లో ప్రభుత్వ భూమి అని అప్పట్లో అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా గతంలో సర్వే నెం. 111లో వివాదాస్పదంగ ఉన్న భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు ఇప్పుడు ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. సర్వే నెం. 135లోని ప్రభుత్వ భూమిలో కూడా నిర్మాణాలు చేపడుతున్నా రనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తు న్నాయి. ఇలా పునాది దశలోనే మున్సిపల్ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి, ప్రభుత్వ భూమిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు తేలితే వాటిని వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం సంబంధిత అధికారుల బాధ్యత కాదా అని గుర్తు చేశారు.



మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కమిషనర్ను కలిసిన వారిలో కౌన్సిలర్ యోగ నందు,సంతోష్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# మల్కాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

## భారీగా తరలివచ్చిన గ్రామస్తులు
## గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలన్నదే లక్ష్యం
## కంటి వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు
## గ్రామ సర్పంచ్ ఎస్ పండరి

**తాండూరు, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో మంగళవారం రోజు సికింద్రాబాద్‌కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి డాక్టర్ నాగరాజు బృందంచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాపూర్ గ్రామ సర్పంచ్ ఎస్. పండరి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఇట్టి శిబిరంలో గ్రామస్తులకు



ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శుక్లాలు (క్యాటరాక్ట్) ఇతర కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేసినట్లు కంటి వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను



ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఇటువంటి శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శిబిరానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, స్థానిక పెద్దలు పండరిచారి మొహీనుద్దీన్, ఆసుపత్రి వైద్య బృందం, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు

అంగరంగ వైభవంగా సాగిన బోనాల జాతర పిల్ల పాపలతో వైభవంగా
యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలు మంగళవారం సర్పంచ్ వాణిశ్రీ రమేష్ గౌడ్, రవీందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ అనగానే ఆధ్యాత్మికంగా మొదటగా గుర్తొచ్చేది బతుకమ్మ, తర్వాత బోనాలు పండుగ అని అన్నారు. శక్తికి ప్రతీక అయిన అమ్మవార్లను భక్తితో కొలుస్తూ, సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు నిలుస్తాయన్నారు ఈ పండుగలు. ఇప్పుడు ఆషాఢ మాసంలో తొలి బోనాల వేడుకలు సైతం మొదలై రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. మరి, వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ బోనాలకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. ఆషాఢం ప్రారంభం నుంచి శ్రావణ మాసం పూర్తయ్యే వరకు దశలవారీగా తెలంగాణ వ్యాప్తంగా గ్రామ దేవతలకు, అమ్మవార్లు బోనాలు సమర్పిస్తారన్నారు. చీరాసారెతో ఇంటి ఆడపడుచుగా గౌరవాన్ని ఇస్తారన్నారు. సుఖశాంతుల్లో, కష్ట కాలంలో తోడుండమని మొక్కుతూ మొక్కులు



చెల్లించుకుంటారన్నారు. జుంటుపల్లి గ్రామంలో బోనాల వేడుక కన్నులపండువగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్సీ సెల్ బ్యాగరు ఆసినప్ప విజయ్ వాడు మెంబర్లు ఉప సర్పంచ్ మహమ్మద్ వాడు మెంబర్ సత్యమ్మ సిహెచ్ కళావతి రాధిక బల్ల శ్రీనివాస్ సంతోష ఒటిఆర్ఎస్ ఉద్యమకారుడు శాంతప్ప సురేష్ కుమార్ ప్రజలు భారీగా గ్రామస్తులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఛైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డిలు మొక్కలు నాటి, ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కోరారు. పచ్చదనం పెంపొందించడంతో భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించడం అంతే ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఉచితంగా మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెహత్ సురక్షా పాలసీ

## దేశంలోనే తొలి ?20 లక్షల బీమా క్లెయిం పరిష్కారం




**శేరిలింగంపల్లి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,ఇండియన్ బ్యాంక్ మరియు నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ సంయుక్త సహకారంతో, సెహత్ సురక్షా పాలసీ కింద దేశంలోనే తొలి ?20 లక్షల బీమా క్లెయిం విజయవంతంగా పరిష్కరించబడింది.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీధి వ్యాపారి మరియు స్వయం సహాయక సంఘం సభ్యుడు బబ్బూరి రాజు భార్య బబ్బూరి మాధవి కి ఈ బీమా క్లెయిం మంజూరు చేయబడింది. హైదరాబాద్‌లోని ఇండియన్ బ్యాంక్ మైక్రోస్టేట్ బ్రాంచ్ ద్వారా స్వయం సహాయక సంఘ రుణం పొందిన సందర్భంగా రాజు సెహత్ సురక్షా పాలసీ పరిధిలో బీమా రక్షణ పొందారు.మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ వి.వి.ఎల్. సుభద్రా దేవి,ఐఎఫ్ఎస్ సమక్షంలో, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,ఇండియన్ బ్యాంక్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు,స్వయం సహాయక సంఘ సభ్యుల సమక్షంలో క్లెయిం చెక్కును బబ్బూరి మాధవి కి అందజేశారు.ఈ చారిత్రాత్మక క్లెయిం పరిష్కారం స్వయం సహాయక సంఘ సభ్యులకు బీమా రక్షణ ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, ఆర్థిక సమగ్రత,సామాజిక భద్రత,బలహీన వర్గాల కుటుంబాల సంక్షేమం పట్ల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,భాగస్వామ్య సంస్థల నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

# 80 కిలోల గంజాయి స్వాధీనం..

## ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన శంకర్ పల్లి పోలీసులు..





**శంకర్ పల్లి: ఆగస్టు 04.( ప్రజా జ్యోతి)** ఆగస్టు 3 శంకర్ పల్లి పోలీసులు పక్కా సమాచారంతో మంజీరా పైప్ లైన్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించగా ముగ్గురు వ్యక్తుల నుంచి 80 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన జరిగింది. సీఐ రుద్వీర్ కుమార్ తెలిపిన సమాచారం ప్రకారం ఈనెల మూడవ తేదీన ముగ్గురు వ్యక్తులు 80 కిలోల గంజాయి తరలిస్తున్నారని తెలుసు కొన్నామని అన్నారు మంజీరా పైప్లైన్ వద్ద మాటు వేసి ఉండగా ఎస్సై సురేష్, పోలీస్ బృందం వీరిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు, కామారెడ్డి జిల్లా పిట్లం కు చెందిన ఎం. శ్రీనివాస్, జె. కిరణ్, ఎం. శ్రీనివాస్ లు గంజాయి తరలిస్తుండగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని చెప్పారు. ఒడిశాలోని చిత్రకొండ ప్రాంతం నుండి కిలో రూ. 6000 చొప్పున గంజాయిని కొనుగోలు చేసి కర్ణాటకలోని బీదర్లో కిలో గంజాయి రూ.20 వేల చొప్పున విక్రయిస్తున్నారని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# వాము సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

**ఎకరానికి రూ.8,000 సబ్సిడీ**

**వికారాబాద్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏం.ఎ. సత్తార్**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో రైతులు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటగా వాము (అజ్వైన్) సాగును విస్తరించాలని జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమల శాఖాధికారి ఎం.ఏ. సత్తార్ పిలుపునిచ్చారు. తక్కువ పెట్టుబడి, తక్కువ నీటి అవసరం, మంచి మార్కెట్ డిమాండ్‌తో వాము రైతులకు అధిక ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని ఆయన తెలిపారు. వాము ఒక ముఖ్యమైన ఔషధ , సుగంధ ద్రవ్య పంటగా నిలిచి, ఔషధ, మసాలా, ఆహార తయారీ పరిశ్రమల్లో సంవత్సరం పొడవునా స్థిరమైన డిమాండ్‌ను కలిగి ఉంది. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లో కూడా విజయవంతంగా సాగు చేయగలగడం దీని ప్రత్యేకతగా పేర్కొన్నారు.ఎం ఐ డి హెచ్ పథకం కింద ప్రోత్సాహం సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ (ఎం ఐ డి హెచ్) పథకం ద్వారా వాము సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ.8,000 చొప్పున, గరిష్టంగా 5 ఎకరాల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. అయితే గత సంవత్సరం ఈ పథకం కింద సబ్సిడీ పొందిన రైతులు ఈసారి అర్హులు కాదని స్పష్టం చేశారు. పరిమిత లక్ష్యాల మేరకు ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వాము సాగు ప్రయోజనాలు

తక్కువ నీటి అవసరం, 120--150 రోజుల్లో కోత, నిల్వ సామర్థ్యం ఎక్కువగా ఉండటం, మంచి మార్కెట్ అవకాశాలు ఉండటం వంటి లక్షణాలతో వాము రైతులకు అనుకూలమైన పంటగా నిలుస్తుంది. పంటల మార్పిడి విధానంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

సాగు సూచనలు

ఎర్ర నేలలు లేదా ఇసుక మిశ్రమ నేలలు వాము సాగుకు అనుకూలం. ఆగస్టు నుండి అక్టోబర్ వరకు విత్తడం ఉత్తమ సమయం. ఎకరానికి 2--2.5 కిలోల నాణ్యమైన విత్తనం అవసరం. వరుసల మధ్య 30 సెం.మీ., మొక్కల మధ్య 10–15 సెం.మీ. దూరం పాటించాలి. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడడం, ప్రారంభ దశలో కలుపు నివారణ, అవసరమైనప్పుడు తేలికపాటి నీటిపారుదల, సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే మంచి దిగుబడి పొందవచ్చు.

దరఖాస్తుకు అవసరమైన పత్రాలు

పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో సమర్పించాలి.

అర్హులైన రైతులు తమ మండల ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకుని వాము సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.ఏ. సత్తార్ సూచించారు.

# గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో సైతం రాణించాలి

**నేటి మొక్కలే రేపటి మహావృక్షాలుగా ఎదగాలి**

**విద్యార్థులకు క్రీడా సామగ్రి, పంపిణీ చేసిన**

**సాయిపుత్ర హోమ్స్ సీఈఓ బావనోళ్ల చంద్రకళ**





**తాండూరు, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ సమక్షంలో విద్యార్థులకు క్రీడా సామగ్రి, ఎక్కాల పుస్తకాలను తాండూరు పట్టణానికి చెందిన సాయిపుత్ర హోమ్స్ సీఈఓ బావనోళ్ల చంద్రకళ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు "పచ్చని చెట్లు -- ప్రగతికి మెట్లు" అనే సందేశంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు. నేటి మొక్కలే రేపటి మహావృక్షాలుగా ఎదిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్యారమ్ బోర్డు, షటిల్ బ్యాట్స్, క్రికెట్ బ్యాట్, వికెట్లు, రింగ్ బాల్స్ తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్, అంగన్‌వాడీ టీచర్ కృష్ణ వేణి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోడంగల్ ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

**ఎర్రంపల్లి శ్రీనివాస్, కుమ్మరి రమేష్**



**కొడంగల్ ఆగస్టు 5 ప్రజా జ్యోతి న్యూస్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారంగా కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, జేఏసీ నాయకులు కుమ్మరి రమేష్ లు పేర్కొన్నారు. మంగళవారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం తాను ముఖ్యమంత్రి అయ్యి మూడేళ్లు గడుస్తున్న కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకపోవడం సరికాదని, వెంటనే కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని హకీంపేటలో ఏర్పాటు చేయుటకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వినబడుతున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకే ముఖ్యమంత్రి కొడంగల్ కు కేటాయించిన మెడికల్ నర్సింగ్ వెటర్నరీ కళాశాలలు మరియు కోస్గికి కె టాయించిన ఇంజనీరింగ్, మహిళ డిగ్రీ కళాశాలలను హకీంపేటకు తరలించడం జరిగిందని, అందులో భాగంగానే మళ్లీ రెవెన్యూ డివిజన్ కూడా హకీంపేటనే చేస్తామంటే సరి కాదని హెచ్చరించారు. కొడంగల్ అభివృద్ధిలో భాగంగా ఏ మండలం కి కేటాయించిన అభివృద్ధి పనులను అదే మండలంలో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, ఎండి ఇంతియాజ్, అక్షయ్, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధే లక్ష్యం... పార్టీలకు అతీతంగా సహకారం అందిస్తా:

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**








**మోమిన్‌పేట్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్‌పేట్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు.మండల స్థాయి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో హాజరుకావాలని, ప్రజల సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించేలా పనిచేయాలని స్పీకర్ సూచించారు. ప్రజలు ఫోన్ చేసినప్పుడు అధికారులు తప్పనిసరిగా స్పందించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రతి మండలంలో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, గ్రామాల నుంచి రవాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని, నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అలాగే ఉపాధి హామీ పథకం గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందించేందుకు పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లాకు నీరు అందించే బాధ్యత తనదేనని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్పంచులు, వార్డు సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలని, అధికారులు గ్రామస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతులు వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ.సుధీర్, ఎంఈఓ. నర్సింలు తహసీల్దార్ మునీరుద్దీన్, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో హరితహారం ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ



**తలకొండపల్లి,ఆగస్టు04 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు.ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తో పాటు గ్రామ పెద్దలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

## వర్షాలతో 11, 13వ వార్డులో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు

**చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, కౌన్సిలర్ల తక్షణ స్పందన**





**పరిగి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఎస్‌వీ ఫంక్షన్ హాల్ వెనుక రహదారి, 11వ వార్డులో మాలేమోని గూడా ప్రాంతంలోని రోడ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను కాలనీవాసులు మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులు చేపట్టించారు. గుంతల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించి, మొరం వేయించి ట్రాక్టర్ డోజర్ సహాయంతో రోడ్లను చదును చేయించారు.మరమ్మతు పనుల అనంతరం రాకపోకలు సులభతరమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ చైర్‌పర్సన్, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పరిగి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు ఎజాస్, మీర్ సమీనా తాహేర్ అలీ, అలాగే సర్వర్, నాగరాజు, సల్మాన్, అనిల్ బాబు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు


**డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్**



**బంట్వారం ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు, అనంతరం పలు రికార్డులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ మజీద్ ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా ఉంది

**స్పీకర్‌కు వినతిపత్రం అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు**



**మోమిన్‌పేట ఆగస్టు 4. (ప్రజా జ్యోతి )** మూడు నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని మోమిన్‌పేట మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి, ఉపాధి హామీ పనులతో పాటు తమకు అప్పగించిన విధులను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, పిల్లల చదువులు, ఇతర ఖర్చులు భరించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.ప్రభుత్వం తమ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ఇకపై జీతాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పీకర్ హామీ ఇచ్చినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు.

# ఈ నెల 6 నుంచి రైతులు ఆన్ లైన్ విధానంలోనే ఎరువులు పొందాలి

**నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ**
**ఎఫ్ఎఫ్ఎస్ యాఫ్ ఉంటేనే ఎరువుల కొనుగోలు**
**తాండూర్ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారి అరుణ**

**తాండూరు ఆగస్టు 4 ప్రజా జ్యోతి :-** ఈ నెల 6 నుంచి జిల్లా వ్యాప్తంగా ఎఫ్ ఎఫ్ ఎస్ (ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) యాప్ ను వ్యవసాయ శాఖ అమలులోకి తేనునట్లు తాండూర్ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారి కె అరుణ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువుల విక్రయాలు ఇకపై నూతన యాప్ వ్యవస్థ ద్వారానే పొందాలనే విధానాన్ని అమలులోకి తేనున్నట్లు చెప్పారు.భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయం ఈనెల 6 నుండి అమలులో కి రానున్నట్లు చెప్పారు. రైతులు కొనుగోలు చేసే ఎరువుల విక్రయాలలో పారదర్శకత, సమర్థత జవాబుదారీతనాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన ఫ్రేమవర్క్ ఫర్ ఫర్టిలైజర్ సెల్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 06 ఆగస్టు 2026 నుండి అమలు చేయనున్నట్లు డివిజన్ వ్యవసాయ అధికారి కె. అరుణ తెలిపారు.ప్రస్తుతం అమలులో ఉన్న ఈపిఓపి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ విధానాల ద్వారా ఎరువుల విక్రయాలు 05 ఆగస్టు 2026 సాయంత్రం 5 గంటల నుండి నిలిపివేయబడతాయని ప్రకటించారు. అనంతరం వ్యవస్థ స్వయంచాలకంగా ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌కు అప్‌గ్రేడ్ చేయబడుతుందన్నారు.ఆగస్టు 06 నుండి అన్ని ఎరువుల విక్రయాలు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే నిర్వహించబడతాయని చెప్పారు.అవసరమైన ఎరువులు పైన తెలిపిన యాప్ ద్వారా రైతులు తమ ఆధార్ ఆధారిత ధృవీకరణతో సులభంగా ఎరువులు పొందాలన్నారు. ఈ వ్యవస్థ



ద్వారా ఎరువుల లభ్యత, నిల్వలు, విక్రయాలు పంపిణీపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందన్నారు. ఇట్టి సమాచారాన్ని రైతులందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రకటన విడుదల చేసినట్లు చెప్పారు

## అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం

**సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్.**

**సి.బెళగల్ :** సి.బెళగల్: రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ముడుమాల, ఈర్లదిన్నె, కొత్తకోట గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి, వేరుశనగ, కూరగాయలు, జీలుగ పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతు మోనోక్రాపింగ్ (ఒకే పంట సాగు) విధానాన్ని విడిచిపెట్టి ప్రధాన పంటతో పాటు రెండు లేదా అంతకంటే ఎక్కువ అంతర పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా పత్తి పంటలో పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను సాగు చేస్తే ప్రధాన పంటతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు.అంతర పంటల వల్ల రైతులకు ఆర్థిక లాభమే కాకుండా, పశువులకు నాణ్యమైన మేత కూడా లభిస్తుందని చెప్పారు. అలాగే నవధాన్యాల విత్తనాలను పొలంలో చల్లడం వల్ల వర్షాలు కురిసిన తర్వాత అవి మొలకెత్తి భూమిని కప్పి ఉంచడంతో కలుపు మొక్కల పెరుగుదల తగ్గడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి ప్రధాన పంటకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ప్రతి రైతు తమ పొలం గట్ల (ఫార్మ్ బండ్స్) వద్ద కనీసం ఎకరానికి ఒక మొక్క చొప్పున కానుగ, వేప, మామిడి, టెంకాయ వంటి చెట్లను నాటాలని ఆయన సూచించారు. ఇవి భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అదనపు ఆదాయ వనరులుగా కూడా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ముడుమాల గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వద్ద 10 కిలోల నవధాన్యాల కిట్ రూ.800కు అందుబాటులో ఉందని, ఆసక్తి ఉన్న రైతులు వాటిని తీసుకుని తమ పొలాల్లో వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు హిమబిందు, నాగశిరీష, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆఫ్రిన్, విజయలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రవిసాగర్, శేఖర్, వీరన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన 'వెరిటాస్ సైనిక్ స్కూల్' విద్యార్థులు..?

**తిరుపతి:** స్థానిక ప్రెస్ క్లబ్‌లో 'వెరిటాస్ సైనిక్ స్కూల్' విద్యార్థులు సాధించిన ఘనతను తెలియజేసేందుకు తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాల చైర్మన్ బి శేషారెడ్డి మాట్లాడారు. వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని, పాఠశాలకు ట్రోఫీలు మరియు పతకాలు సాధించిన విజేత విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.?పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకుల పర్యవేక్షణలో కఠిన శిక్షణ పొందిన విద్యార్థులు ఈ అద్భుత విజయాలను సొంతం చేసుకున్నట్లు పాఠశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బేతంచెర్ల :** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,పేర్కొన్నారు.బేతంచెర్ల పట్టణంలో మంగళవారం ఇంటింటికి తేదేపా కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి హనుమాన్ నగర్,సంజీవ నగర్, కాలనీలలోఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.అలాగే మండల పరిధిలోని పపాసాని కోటల,తవిసి కొండ,హుస్సేన పురం, గ్రామలలోఎమ్మెల్యే ఇంటింటికి తెదేపా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,బుగ్గన ప్రభాకర్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్ అంజి,టైలర్ రాముడు,మాజీ ఎంపీపి సోమశేఖర్ రెడ్డి, బండికటి వెంకటేశ్వర రెడ్డి,ఉన్నాం సుధాకర్, బీమేశ్వర రెడ్డి,గోపాల్,మద్దయ్య,బిజెపి జిల్లా కార్యదర్శి నాగ మోహన్,ఎర్రమల,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి విభాగంలో జాతీయ అవార్డు అందుకున్న రాజన్న ఫౌండేషన్

**తిరుపతి** సీఎస్ఆర్ టైమ్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన 13వ జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత ఛ పర్యావరణ, సామాజిక, సుపరిపాలన సదస్సు మరియు అవార్డులు?2026లో గ్రామీణ ఛ మౌలిక సదుపాయాల అభివృద్ధి (గ్రామాభివృద్ధి) విభాగంలో రాజన్న ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది.ఈ అవార్డును రాజన్న ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని భారతదేశంలోని రొమేనియా రాయబారి సెనా లతీఫ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ మాజీ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర్ ఛటర్జీ చేతుల మీదుగా అందుకున్నారు.విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రంగాల్లో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్, రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి పట్ల మా నిబద్ధతకు ఈ జాతీయ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ గౌరవాన్ని మా ఉద్యోగులు, భాగస్వాములు, గ్రామీణ ప్రజలకు అంకితం చేస్తున్నాం. సమగ్ర గ్రామీణాభివృద్ధి ద్వారా 'వికసిత్ భారత్?2047' లక్ష్య సాధనకు రాజన్న ఫౌండేషన్ తన సేవలను మరింత విస్తరిస్తుంది" అని అన్నారు. "సమ్మిళిత భారత నిర్మాణంలో బాధ్యతాయుత వ్యాపారాల పాత్ర" అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో వికసిత్ భారత్?2047 మరియు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు విశేష కృషి చేస్తున్న సంస్థలను సత్కరించారు.

## చండీపురా వైరస్‌తో 22 మంది చిన్నారుల మృతి

గుజరాత్‌లో చండీపురా వైరస్ వ్యాప్తి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటి వరకు 22 మంది చిన్నారులు మృతి చెందారు. మరో ఏడుగురు చిన్నారులు ఐసీయూలో చికిత్స పొందుతుండగా, 35 మందికి వైరస్ నిర్ధారణైంది. శాండ్ ఫ్లై అనే చిన్న ఈగ ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తున్నట్లు వైద్య అధికారులు వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీ చేపడుతున్నారు. చిన్నారుల్లో జ్వరం, నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తల్లిపాలలో శిశువుకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుంది

అంగన్వాడీ టీచర్ అనసుజా



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 04 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం రోజు ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ అనసూజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనసూజా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు తల్లి ముర్రుపాలు పట్టించడం ఎంతో ప్రాముఖ్యమని,ఆ ముర్రుపాలు తాగిన శిశువుల లోపల వ్యాధి నిరోధక శక్తి సమృద్ధిగా లభిస్తుందని అన్నారు. ప్రసవించిన మహిళలు కూడా ఆకుకూరలు,పప్పు దినుసులు,విటమిన్లు,ఖనిజాలు లభించే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల పాలు సమృద్ధిగా నవజాత శిశువులకు అందుతాయని బాలింతలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పాల్గొనడం జరిగింది.

## వర్షాలతో దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ

కాలని వాసుల విజ్ఞప్తికి వెంటనే స్పందన -- మొరం వేసి ట్రాక్టర్ డోజర్‌తో రోడ్డు మరమ్మత్తు



పరిగి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి): పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఎస్‌వి ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని గుంతలతో ప్రమాదకరంగా మారింది. దీంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ కి తెలుపుగా కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బంది సహాయంతో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు.వర్షపు నీరు రోడ్డులోని గుంతల్లో నిల్వ ఉండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుండగా, సమస్యను గుర్తించిన కౌన్సిలర్ మొరం వేయించి ట్రాక్టర్ డోజర్ సహాయంతో రహదారిని మరమ్మత్తు చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, 13వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే మల్లేష్, వైస్ చైర్మన్ హన్మంతు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బధ్యా నాయక్ తండాలో తల్లిపాల వారోత్సవ వేడుకలు...

**దోమ ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలో ని బధ్యా నాయక్ తండా లో మంగళవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ నర్సమ్మ మాట్లాడుతూ.. తల్లిపాలు పకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని అన్నారు. ప్రసవం జరిగిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని ముర్రుపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందిస్తాయని వివరించారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నర్సమ్మ, అంగన్వాడీ టీచర్ దేవి అంగన్వాడి టీచర్స్ ,గర్భిణీలు,బాలింతలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఓగిపూర్ గని భూములలో అసంపూర్తి సర్వే

-సయోధ్య కుదరక వెనుదిరిగిన అధికారులు

-64, 65 సర్వే నంబర్ భూములపై తేలని పంచాయతీ





**తాండూరు, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం ఓగిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్లు 64,65లో ఉన్న గని భూములకు మైనింగ్ శాఖ ద్వారా లీజులు మంజూరైనప్పటికీ, ఇద్దరు వ్యక్తుల మధ్య కొనసాగుతున్న భూ వివాదం ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదు. పలుమార్లు రెవెన్యూ, సర్వే, మైనింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వేలు నిర్వహించినా, భూముల హద్దులను స్పష్టంగా నిర్ధారించలేకపోయారు.గ్రామానికి చెందిన బసంత్‌రావు, మరో వ్యాపారి వెంకట్ రాం రెడ్డి మధ్య కొనసాగుతున్న ఈ వివాదంపై మంగళవారం రోజు మరోసారి అధికారులు సర్వే నిర్వహించేందుకు ప్రయత్నించినా, ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సర్వే అసంపూర్తిగానే నిలిచిపోయింది. దీంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగారు.ఈ వివాదం కారణంగా గని కార్యకలాపాలు, సంబంధిత భూ యాజమాన్య అంశాలు అనిశ్చితిలో కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖలు సమగ్ర సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనింగ్ శాఖ, సర్వే అధికారులు స్థానిక వ్యాపారులు ఉన్నారు.

## డ్వాక్రా మహిళల స్త్రీ నిధి రుణాల్లో రూ.7 లక్షల అవకతవకలు

-సీసీ, వీవోలకు విధులకు హాజరు కావద్దని అధికారుల ఆదేశాలు

-రుణాల రికవరీకి చర్యలు ప్రారంభం

**బషీరాబాద్, ఆగస్టు 4 -- ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంలోని డ్వాక్రా మహిళా సంఘాలకు సంబంధించిన స్త్రీ నిధి రుణాల వ్యవహారంలో సుమారు రూ.7 లక్షల మేర అవకతవకలు జరిగినట్లు ఆడిట్‌లో గుర్తించినట్లు సమాచారం.స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాలకు మంజూరైన రుణాల లావాదేవీలను పరిశీలించిన సందర్భంగా ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు గ్రామానికి చెందిన సీసీ, వీవోలకు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు విధులకు హాజరు కావద్దని ఆదేశించినట్లు సమాచారం.అదే విధంగా, బకాయి రుణాలను వెంటనే రికవరీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ ఘటన మండల సమాఖ్యలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## అప్పయ్య పల్లి లో ఘనంగా బోనాల పండుగ:






**కోడంగల్ ఆగస్టు 4 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలం అప్పాయి పల్లి గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్య మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు భారీ సంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. బోనాలు సమర్పించిన ముత్తైదవాళ్లు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పకీరప్ప, గోకుల్ సింగ్, దత్తు సింగ్, కరణ్ సింగ్, కిషన్ సింగ్ , సంతు, అశోక్, రాములు , కాశప్ప , బసప్ప , శేఖర్ , నరసింహులు , తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

## పెళ్లైన నెలకే పాము కాటుతో నవవరుడు మృతి

**పత్తికొండ** సంబరాల్లో మునిగితేలాల్సిన ఆ ఇంట్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలముకుంది. నూరేళ్ల పంటగా భావించి వేసిన తాళి ముడి వేసి నెల రోజులు కూడా కాకముందే పాము కాటుకు గురై నవవరుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకెళ్తే స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హోసూర్ గ్రామానికి చెందిన మాలరవి దేవనకొండకు చెందిన లక్ష్మీతో నెల కిందట ఎంతో వైభవంగా వివాహం జరిగింది. ఇరు కుటుంబాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది.జరిగిందని కుటుంబీకులు తెలిపారు. అయితే ఆషాడం కావడంతో పుట్టింటికి వెళ్లిన భార్యను చూసేందుకు రెండు రోజుల కిందట దేవనకొండకు వెళ్లాడు. నిద్రిస్తుండగా.. పాము కాటేయడంతో మరణించాడని కుటుంబీకులు తెలిపారు..కుటుంబంలో నిండిన శోకసంద్రం: కళ్లెదుటే కొత్తగా పెళ్లైన భర్త ప్రాణాలు కోల్పోవడంతో నవవధువు రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. "నెల రోజులైనా నిండకముందే నన్ను ఒంటరిని చేసి వెళ్లిపోయావా" అని ఆమె విలపిస్తున్న తీరు చూసి గ్రామస్తులు తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు